# 300 నుంచి 800 A.D వరకు భారతదేశం

1. గుప్తుల చరిత్రకు ఆధారాలు?
జ. దేవిచంద్రగుప్తం(విశాఖదత్తుడు), హర్షచరిత్ర(బాణుడు), నీతిశాస్త్రం(కామందకుడు)

2. మౌర్యుల అనంతరం ఉత్తర భారతదేశాన్ని సమైక్య పరచిన వారు?
జ. గుప్తులు

3. గుప్తవంశ స్థాపకుడు?
జ. శ్రీ గుప్తుడు

4. గుప్త శకం ఆరంభకుడు?
జ. మొదటి చంద్రగుప్తుడు

5. మొదటి చంద్రగుప్తుడి బిరుదు?
జ. మహారాజాధిరాజు

6. ఇండియన్ నెపోలియన్ అనే బిరుదు కలిగిన చక్రవర్తి?
జ. సముద్రగుప్తుడు

7. వీణ వాయించడంలో దిట్ట, సంగీత విద్వాంసుడు అయిన గుప్తరాజు?
జ. సముద్రగుప్తుడు

8. గుప్తుల రాజధాని?
జ. పాటలిపుత్రం

9. ఉజ్జయినిని రెండో రాజధానిగా చేసుకొని పాలించిన గుప్తరాజు?
జ. రెండో చంద్రగుప్తుడు

10. రెండో చంద్రగుప్తుడి బిరుదులు?
జ. శకారి, విక్రమాదిత్య

11. కుతుబ్‌మినార్ (ఢిల్లీ) సమీపంలో ఉక్కు స్తంభాన్ని స్థాపించిన గుప్త చక్రవర్తి?
జ. చంద్రగుప్త విక్రమాదిత్యుడు

12. గుప్తుల కాలంలో సాంఖ్య, యోగ, మీమాంస వంటి దర్శనాలపై వ్యాఖ్యలు రాసినవాడు?
జ. శబరుడు

13. వృత్త పరిధికి, వ్యాసానికి సరైన π(పై) నిష్పత్తిని సూచించిన వాడు?

జ. ఆర్యభట్టు

14. ఆర్యభట్టు రచించిన గ్రంథాలు?

జ. ఆర్యభట్టీయం, సూర్యసిద్ధాంతం

15. సూర్య, చంద్ర గ్రహణాలను శాస్త్రీయంగా వివరించినవాడు?

జ. ఆర్యభట్టు

16. వరాహమీహిరుని రచనలు?

జ. బృహత్సంహిత, పంచసిద్ధాంతిక

17. భూమికి ఆకర్షణ శక్తి ఉన్నట్లు కనుగొన్నవాడు?

జ. బ్రహ్మగుప్తుడు

18. రెండో చంద్రగుప్తుని ఆస్థానంలోని కవులను ఏమని పిలుస్తారు?

జ. నవరత్నాలు

19. నవరత్నాలు, అయిన కవులు?

| | | |
|---|---|---|
| జ. కాళిదాస్ | ధన్వంతరి | అమన సింహుడు |
| వరాహమీహిరుడు | క్షపణకుడు | శంఖు |
| భేతాల బట్టు | వరరూచి | ఘటకర్పరుడు |

20. 'నవరత్నాల'లో అగ్రగామి?

జ. కాళిదాసు

22. కాళిదాసు రచనలు?

జ. మేఘసందేశం, రఘువంశం, అభిజ్ఞాన శాకుంతలం, మాలవికాగ్నిమిత్రం, విక్రమోర్వశీయం

23. వాగ్బటుడు రచించిన వైద్య గ్రంథం?

జ. అష్టాంగ సంగ్రహం

24. గుప్త యుగానికి చెందిన శస్త్రచికిత్స నిపుణుడు?

జ. శుశ్రుతుడు

25. దశావతార దేవాలయం ఎక్కడ ఉంది?

జ. దేవ్‌ఘర్(ఝాన్సీ)

SAKSHI

26. గుప్తుల కాలంలో ప్రసిద్ధి చెందిన గుహలు?

జ. అజంతా గుహలు(మహారాష్ట్ర), బాగ్ గుహలు(గ్వాలియర్), సిత్తన్నవాసల్ గుహలు(పుదుక్కోట), సిగిరియా గుహలు(శ్రీలంక)

27. సారనాథ్‌లోని పాలిరాతి బుద్ధుని విగ్రహం ఏ రాజుల కాలం నాటిది?

జ. గుప్తులు

28. గుప్తుల కాలం నాటి ఏడు అడుగుల బుద్ధుని కంచు విగ్రహం ఎక్కడ ఉంది?

జ. సుల్తాన్ గంజ్

29. చైనా బౌద్ధ యాత్రికుడు ఫాహియాన్ ఎవరి కాలంలో భారతదేశానికి వచ్చాడు?

జ. రెండో చంద్రగుప్తుడు

30. అజంతా గుహల్లోని కుడ్యచిత్రాలు ఏ రాజుల కాలం నాటివి?

జ. గుప్తులు

31. గుప్తుల అనంతరం ఉత్తరభారతదేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తి?

జ. హర్షుడు

32. హర్షవర్ధనుడి వంశం?

జ. పుష్యభూతి

33. హర్షుడి పాలనను వర్ణించిన గ్రంథం?

జ. హర్షచరిత్ర బాణుడు

34. హర్షుని రాజధాని నగరం?

జ. స్థానేష్వరం

35. హర్షుడు తన రాజధానిని స్థానేష్వరం నుంచి ఎక్కడకు మార్చాడు?

జ. కనోజ్

36. హర్షుడు తన రాజధానిని స్థానేష్వరం నుంచి కనోజ్‌కు మార్చడానికి కారణం?

జ. పరిపాలనా సౌలభ్యం కోసం

37. హర్షవర్ధనుడి బిరుదు?

జ. శీలాధిత్య

38. హర్షుడి విజయయాత్రలను వర్ణించిన చైనా బౌద్ధ యాత్రికుడు?

జ. హూయాన్‌త్సాంగ్

39. హర్షుడ్ని ఓడించిన చాళుక్య చక్రవర్తి?

జ. రెండో పులకేశీ

40. హర్షునికి, చాళుక్య చక్రవర్తికి మధ్య సరిహద్దు?

జ. నర్మదానది

41. ఐహోల్ శాసనాన్ని వేయించిన వాడు?

జ. రెండో పులకేశీ

42. ఐహోల్ శాసనం హర్షుడిని ఏమని ప్రశంసించింది?

జ. సకలోత్తరాపధేశ్వరుడు

43. పాలనా సౌలభ్యం కోసం సామ్రాజ్యాన్ని హర్షుడు ఎలా విభజించాడు?

జ. భుక్తులు, విషయాలు, పథకలు, గ్రామాలు

44. హర్షుని కాలంలో భూమిశిస్తును ఎంత వసూలు చేసేవారు?

జ. గ్రామాల్లోని పంటలో 1/6వ వంతు

45. హర్షుని కాలంలో 'ఉద్రంగ' అంటే?

జ. భూమిశిస్తు

46. హర్షుడు తనరాజ్య ఆదాయంలో నాల్గవ వంతు ఎలా ఖర్చు చేసేవాడు?

జ. కళాకారులకు, పండితులకు పురస్కారాలకు

47. హ్యూమన్ త్సాంగ్ రచన?

జ. సి–యు–కి

48. హర్షవర్ధనుడి గొప్పతనం తెలిపే గ్రంథం?

జ. సి–యు–కి

49. హర్షుడు ఐదేళ్లకొకసారి బౌద్ధమత సమావేశాన్ని నిర్వహించి తన ఆస్థిలో దానధర్మాలు చేసేవాడు. ఆ సమావేశాన్ని ఏమనిపిలుస్తారు?

జ. మహామోక్ష పరిషత్తు(ప్రయాగలో)

50. హర్షుడు రాసిన సంస్కృత నాటకాలు?
జ. రత్నావళి, నాగానందం, ప్రియదర్శిక

51. హర్షుని ఆస్థాన కవి?
జ. బాణుడు

52. సంస్కృత సాహిత్యంలో మణిరత్నాలుగా పిలిచే బాణుడి రచనలు?
జ. హర్షచరిత్ర, కాదంబరి

53. సూర్యశతకాన్ని రాసినవాడు?
జ. మయూరుడు

54. హర్షుని ఆస్థానంలో సుభాషితకారుడు?
జ. భర్తృహరి

55. ఏ విశ్వవిద్యాలయ నిర్వహణ కోసం హర్షుడు వంద గ్రామాలు దానం చేశాడని హ్యూమన్‌త్సాంగ్ రచనలు పేర్కొంటున్నాయి?
జ. నలంద

56. హర్షుని పాలనానంతరం ఉత్తర భారతదేశంలో విలసిల్లిన యుగం?
జ. రాజపుత్రుల యుగం

57. అరబ్బులు సింధు ప్రాంతాన్ని ఎప్పుడు జయించారు?
జ. క్రీ.శ.712

SAKSHI